ప్రజాశక్తి

శుక్రవారం 19 డిసెంబర్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనం వద్ద వై.ఎస్.జగన్మోహనరెడ్డి, తాడేపల్లిలో కోటికిపైగా సంతకాల పత్రాలతో బయలుదేరిన వాహనాలకు జెండా ఊపుతున్న జగన్ (అంతర్‌చిత్రం)

లోక్‌భవన్ చుట్టూ ఆంక్షలు

కోటికిపైగా సంతకాల ప్రతులను గవర్నర్‌కు అందించిన జగన్

ప్రజాశక్తి - విజయవాడ : మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతి పేరుతో ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి సేకరించిన కోటికిపైగా సంతకాలతో కూడిన ప్రతులను రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి గురువారం అందజేశారు. వైసిపి నేతలతో కలిసి ఆయన గవర్నర్‌ను కలిశారు. ముందుగా ఆ పార్టీకి చెందిన ఎంపిలు, ఎంఎల్‌ఎలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులతో జగన్ భారీ ర్యాలీగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద నుండి బయలుదేరారు. విజయవాడ ఎంజి రోడ్డులోని అంబేద్కర్ స్మృతి వనం వరకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తుగానే గవర్నర్ నివాసముండే లోక్ భవన్ ప్రాంతంలో నిషేధాజ్ఞలు విధించారు. అయినా విజయవాడ నగరం, తాడేపల్లి, మంగళగిరి ప్రాంతాలతోపాటు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోకి ఆపార్టీ నాయకులు, శ్రేణులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నాయి. మధ్యాహ్నం నుంచే పోలీసులు భారీ సంఖ్యలో మొహరించి లోక్‌భవన్ నాలుగు వైపులా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా అంబేద్కర్ స్మృతివనంలోకి వైసిపి శ్రేణులను రానీయకుండా గేట్లను మూసివేశారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ప్రధాన రహదారిలో రాకపోకలు నిలిపివేశారు. పోలీసులు వలయంగా ఏర్పడి జనం రాకపోకలను నియంత్రించారు. అలాగే కోర్టుభవన సముదాయం వైపున, స్వరాజ్య మైదానం సమీపంలోని పూర్వపు రైతు బజార్ రోడ్, మ్యూజియం రోడ్‌లో పోలీసులు వలయాకారంగా ఏర్పడి రోప్‌పార్టీలతో బందోబస్తు కట్టుదిట్టం చేశారు. అత్యధిక మంది వైసిపి శ్రేణులు పోలీసు కమిషనర్ బంగ్లా వైపున, అలాగే అంబేద్కర్ స్మృతివనం ఎదురు ఎంజి రోడ్డు, బాపు మ్యూజియంలో ఇలా ఆయా ప్రాంతాల్లో ఉండిపోయారు. ముందస్తుగా తీసుకున్న అనుమతి ప్రకారం మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోపాటు ఆపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు లోక్ భవన్‌లోకి వెళ్లి గవర్నర్‌కు కోటికిపైగా సంతకాలతో కూడిన పత్రాలు అందజేశారు. అనంతరం లోక్ భవన్ వెలుపల జగన్ మీడియాతో మాట్లాడారు.

ఎఐతో విద్యా వ్యవస్థలో పెను మార్పులు

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



మాట్లాడుతున్న ఎం.వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి - గుడివాడ : విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను ప్రజలు గమనించాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. కృష్ణాజిల్లా గుడివాడలోని ఎఎన్‌ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళాశాల వజ్రోత్సవ పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఎఐ సాంకేతికతతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో యువతకు నేటి ఆధునిక యుగంలో స్కిల్ డెవపల్‌మెంట్ ఎంతో అవసరమని అన్నారు. నైపుణ్యం లేకుంటే ఎంత టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినా ఉపయోగం ఉండదన్నారు. విద్యార్థులకు విద్యా ఉపాధితోపాటు విజ్ఞానం కూడా నేర్పాలన్నారు. పిల్లలకు సంస్కారంతో కూడిన చదువు అవసరమన్నారు. ఇతర భాషలకు ప్రాధాన్యమిస్తూనే, మన ప్రాంతాల్లో అమ్మ భాషతో మాట్లాడాలన్నారు. ప్రజలు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూనే, మన పద్ధతులు, సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. నేడు వ్యక్తిత్వ వికాసానికి అవకాశం లేకుండా విద్యా సంస్థలు అపార్ట్‌మెంట్ల సంస్కృతిలో నడుస్తున్నాయన్నారు. ఇటువంటి విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చే దిశగ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవానంద్, ఎమ్మెల్యేలు డాక్టర్ కామినేని శ్రీనివాస్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కోడి పందేల్లో నయా ట్రెండ్...

- సామాజిక మాధ్యమాల్లో పెందెం కోళ్ల చిత్రాలు చక్కర్లు
- క్రయ విక్రయాల్లో కొత్త ఒరవడి
- బరులకు నిర్వాహకులు సన్నాహాలు

ప్రజాశక్తి - నందిగామ, వత్సవాయి : సంక్రాంతి సమీపిస్తుండడంతో కోడి పందేలకు నిర్వాహకులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పందెంరాయుళ్లు కోళ్లకు తర్ఫీదు ఇస్తున్నారు. అలాగే పందెం కోళ్ల విక్రయాల కోసం ప్రత్యేకంగా ఇన్‌స్టా, ఫేస్ బుక్ పేజీలతో పాటు ఈ-కామర్స్ ప్లాట్ఫాంపై వ్యాపారాలకు సిద్ధమయ్యారు. ఆయా పందెం కోళ్ల జాతులు, వాటి చరిత్రకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను అప్లోడ్ చేస్తూ కోళ్ల ప్రేమికులను ఆకట్టుకుంటున్నారు. పందెం బరుల ఏర్పాటుకు ఇప్పటి నుంచే సన్నాహాలు చేస్తున్నారు. నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో కోళ్ల పందేలు ముమ్మరంగా నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వందెం రాయుళ్లు వస్తుండడంతో కోళ్ల విక్రయాలకు నయా ట్రెండ్ శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు సామాజిక మాధ్యమాలు, ఈ-కామర్స్ యాప్ల ద్వారా ద్విచక్ర వాహనాలు, కార్లు, గహోపకరణాల కొనుగోళ్లు, విక్రయాలు మాత్రమే చూశాం. కానీ ఇప్పుడు పందెం కోడి పుంజుల చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొడుతున్నాయి. ఆ కోడి జాతి పేరు, ప్రత్యేకతలు, వయసు, బరువు, ధర తదితర వివరాలను అందులో పొందుపరుస్తున్నారు. వీటికోసం ఇన్స్టాగ్రామ్లో ప్రత్యేక పేజీలను తెరుస్తున్నారు. సోషల్ మీడియాను గత కొన్నేళ్లుగా వాడుకుంటున్నా రానురాను నూతన ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా జోడించి వందెం కోళ్ల విక్రయాలను చేపడుతున్నారు. ఏ జాతి కోడి పందేలలో ఎక్కువ సేపు కొట్లాడుతుందో తెలియజేస్తూ అందుకు సంబంధించి వీడియోలను కూడా అప్లోడ్ చేస్తున్నారు. ఆన్లైన్ విక్రయాల్లో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. రాయితీల ప్రకటనతోపాటు అవసరమైతే డోర్ డెలివరీ సదుపాయాన్ని సైతం కల్పిస్తున్నారు.

పందెం కోళ్లకు శిక్షణ

పందెం కోళ్లకు శిక్షణ ఇస్తున్నారు. ఈత కొట్టించడం, బలవర్ధక ఆహారం తినిపించడం, ప్రత్యేక శిక్షణ ఇవ్వడంలో పందెం రాయుళ్లు బిజీగా ఉన్నారు. నెమలి, డేగ, అబ్రాసు సీతువ, కాకి, పర్ల, రసంగి, కొక్కిరాయి.... ఇలా పలు జాతుల పుంజులకు పెంపకందారులు ప్రత్యేక శిక్షణ ఇచ్చే పనిలో నిమగ్నమయ్యారు.



ఆ కోళ్లకు రాజభోగం...

ప్రత్యర్థి కోడిని మట్టి కరిపించాలంటే అందుకు తగ్గ బలం గెలిచే కోడికి ఉండాలి. అందుకే దానికి పౌష్టికాహారాన్ని పెడుతూ వందేలకు సిద్ధం చేస్తున్నారు. జీడిపప్పు, మటన్ కైమా, తాటి బెల్లం, నువ్వుల నూనె ఉండలు వంటి ఆహారాన్ని పుంజులకు అందిస్తున్నారు. ఉదయం 6 గంటలకు పందెం రాయుళ్లు వాటిని చెరువుల్లోను, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి తొట్టెల్లో ఈదిస్తున్నారు. మూలికలు, ఆకులతో పోతపోస్తున్నారు. ఆ తర్వాక వాకింగ్ చేయించి కొద్ది సేపు ఎండలో కడుతున్నారు. 9 గంటలకు అల్పాహారంగా బాదం పప్పు, జీడిపప్పు, మటన్ కైమా పెడుతున్నారు. తాటి బెల్లాన్ని నువ్వుల నూనెతో కలిసి ఉండలుగా చేసి వాటికి తినిపిస్తున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు చోళ్లు గంట్లు, వడ్లుతో కూడిన మేతను పెడుతున్నారు. వాటికి ఎండ తగలకుండా ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన షెడ్లలో, చెట్ల కింద ఏర్పాటు చేసిన గాబుల్లో ఉంచుతున్నారు. సాయంత్రం 6 గంటలకు పొయ్యిపై అట్లపైనం ఉంచి మరిగించిన వీటిని వాటికి ఉంచి, దానిపై జల్లిన వేడి నీటిని పుంజులపై పూస్తున్నారు. ఆ తర్వాత రెవి టాల్ వంటి అలవద్దక మందులు వేస్తున్నారు. ఇలా రోజుకు ఒక్కో పుంజుకు రూ.100 వరకు ఖర్చు చేస్తున్నారు. ఒక్కో పుంజును రూ.10వేల నుండి లక్ష రూపాయల వరకు విక్రయిస్తున్నారు. కోడి పుంజులకు శిక్షణ ఇచ్చే వారికి డిమాండ్ ఏర్పడింది. పుంజులకు శిక్షణ ఇచ్చే వారి ఎంపికలోనూ పందెంరాయుళ్లు జాగ్రత్తలు పాటిస్తున్నారు.



నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి మాట్లాడుతున్న సిపి ఎస్.వి.రాజశేఖరబాబు

సులభంగా డబ్బు సంపాదన కోసం...

పిల్లల విక్రయ ముఠాలో అత్యధికులు పాత నేరస్తులే

ప్రజాశక్తి - విజయవాడ : పిల్లల విక్రయ ముఠా సులభంగా డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా చేసుకుంది. దీనిని మార్గంగా ఎంచుకుంది. ఈ ముఠాను విజయవాడ పోలీసులు బుధ, గురువారాల్లో అరెస్టు చేశారు. ఏకకాలంలో రెండు ప్రాంతాల్లో దాడులు జరిపి 10 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి అమ్మకానికి ఉన్న ఐదుగురు పిల్లలను, రూ.3.30 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. విజయవాడలోని సిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు వెల్లడించిన వివరాల ప్రకారం... విజయవాడ సితార సెంటర్‌కు చెందిన బలగం సరోజిని సులభంగా డబ్బులు సంపాదించడానికి పిల్లలు లేని వారికి అక్రమంగా పిల్లలను విక్రయించడం ఎంచుకుంది. ఈక్రమంలో ఢిల్లీకి చెందిన కిరణ్ శర్మ యువతిని, ముంబయికి చెందిన కవిత, నూరి, సతీష్ అనే వారిని పరిచయం చేసుకుంది. (మిగతా 2లో)

సులభంగా డబ్బు సంపాదన కోసం...

వారు అక్కడ నుండి విజయవాడకు పిల్లలను తీసుకు వచ్చి సరోజినీకి లక్ష నుండి రెండు లక్షల రూపాయలకు అమ్ముతారు. సరోజినీ పిల్లలు లేని వారిని లక్ష్యంగా చేసుకుని రూ.4 లక్షల నుండి రూ.5 లక్షల వరకు అమ్ముతోంది. నగరంలో కొంతమందితో ముఠాగా ఏర్పడి ఢిల్లీ, ముంబయిల నుండి తీసుకు వచ్చిన పిల్లలను విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాల్లో సరోజిని విక్రయిస్తోంది. ఆమె గతంలో హైదరాబాదు మేడ్‌పల్లి, గోపాలపురంలో, విజయవాడ నున్న ప్రాంతాల్లో ఇటువంటి కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లింది. మరో నిందితురాలు గరికముక్కు విజయలక్ష్మిపై కూడా మంగళగిరి, ఏలూరు, కోదాడ, జనగాం, సూర్యాపేట పోలీస్‌స్టేషన్లలో ఐదు కేసులు ఉన్నాయి. పిల్లల విక్రయంలో మధ్యవర్తిగా వ్యవహరిస్తోంది. ముక్తిపేట నందినిపై హైదరాబాదు గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, ఫరీనాపై విజయవాడ నున్నలో ఒక కేసు ఉన్నాయి. వీరంతా ఒక ముఠాగా ఏర్పడి పిల్లలను అక్రమంగా విక్రయిస్తున్నాయి. సరోజినీ బెయిల్‌పై విడుదలైన తర్వాత కూడా ఢిల్లీకి చెందిన కిరణ్ శర్మ, భారతి దగ్గర నుండి మరో ఇద్దరు పిల్లలను తీసుకువచ్చింది. ఒక పాపను భవానీపురంలోని బ్లేస్సికు, మరో పాపను షేక్ ఫరీనా ద్వారా నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తికి అమ్మజూపింది. అలాగే సరోజిని ముంబాయికి చెందిన కవిత, నూరి, సతీష్ అనే వారి వద్ద నుండి ముగ్గురు పిల్లలను తీసుకుని వచ్చి ఒక పాపను సత్తెనపల్లికి చెందిన షేక్ బాషావలి వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉంచింది. మరో బాబును నందిని అమ్మకానికి సిద్ధంగా ఉంచింది. ఆ పిల్లలను పోలీసులు రక్షించారు. మరో పాపను యోహాన్, శ్రీను ద్వారా కొత్త పేట పోలీసు స్టేషన్ పరిధిలో అమ్మజూపింది. నిందితులపై పీడీ యాక్ట్ కేసులను నమోదు చేస్తామని సిపి వెల్లడించారు. మీడియా సమావేశంలో డిసిపిలు కష్ణ కాంత్ పటేల్, కె.జి.వి.సరిత, ఎడిసిపిలు జి.రామకష్ణ, ఎసిపిలు కె.లతాకుమారి, ఎన్.వి.దుర్గారావు, స్రవంతి రాయ్ తదితరులు పాల్గొన్నారు.



ఫెన్సింగ్ పోటీల్లో 'శారదా' విద్యార్థికి పతకం

అభినందించిన యాజమాన్యం

విజయవాడ : గుంటూరులో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ పోటీల్లో విజయవాడ మొగల్రాజపురం శారదా విద్యాసంస్థల విద్యార్థి కే.జీవన్ సందేశ్‌కు కాంస్య పతకం లభించింది. దీంతో జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు జీవన్ సందేశ్ ఎంపిక అయ్యాడు. సీనియర్ ఇంటర్ బైపిసి చదువుతున్న జీవన్ సందేశ్‌ను కళాశాల ప్రాంగణంలో గురువారం అభినందించారు. శారద విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదా దేవి పాల్గొని ఆ విద్యార్థిని అభినందించారు. కళాశాల అడ్వైజర్ ఈఎస్ఆర్కే ప్రసాద్, జిఎం జి.వి.రావు పాల్గొన్నారు.



యుటిఎఫ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

విస్సన్నపేట : ఈనెల 21న జరిగే యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా నాలుగో మహాసభను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి బీసీ హెచ్‌వి సూర్యనారాయణ పిలుపునిచ్చారు. విస్సన్నపేటలో జిల్లా మహాసభ కరపత్రాలను ఎంఇఒలు కె.శంకర్రావు, ఇ.సుధాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.చంటిబాబు, ఎ.మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న తెలుగు, హిందీ సినిమా పాటలు

విజయవాడ : "ఇందిరా ఈవెంట్స్" ఆధ్వర్యంలో గురువారం రాత్రి గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్‌లో సినీ పాటల సంగీత విభావరి ఉత్సాహంగా జరిగింది. సంస్థ అధినేత్రి, ప్రముఖ గాయని సీతాదేవి జన్మదిన వేడుకల్లో భాగంగా జరిగిన కచేరీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఔత్సాహిక గాయనీ గాయకులు తెలుగు, హిందీ సినిమాల్లో హిట్ సాంగ్స్ పాడి ప్రేక్షకుల్ని అలరించారు. ప్రఖ్యాత హిందీ సినీ గాయకుడు మహమ్మద్ రఫీ సమకాలికుడు నయీమ్ తుల్లా ఖాన్, (రిటైర్డ్ ఎమ్మార్వో), మౌలాబీ, "ఠాగూర్" సురేష్ (హైదరాబాద్), బాలాజీ కుమార్ (వ్యాఖ్యాత), ఎన్.చంద్రశేఖర్, సింగంపల్లి రమణ, సువర్ణలక్ష్మి, ఎం.శ్యాంప్రసాద్, రమణ, కృష్ణకుమారి, విశ్వనాథ్, ప్రసాద్, సూర్య, శ్రీనివాస్ కె.ఎస్.కె., లక్ష్మీదుర్గ, మున్నాభాయ్, (మేకప్)రాజు, రంజానీ, ఎం.ఎస్.రామారావు తదితర గాయనీ గాయకులు వివిధ హిందీ, తెలుగు సిని పాటలు పాడి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు.సీనియర్ జర్నలిస్టు జీవీ రంగారెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను సీతాదేవి సన్మానించారు.

సరిగమల సప్త స్వరాలు

విజయవాడ : "స్వరాంజలి వెంకట్ అండ్ కె.వి.ఆర్.బాబు గ్రాండ్ లెజెండ్" ఆధ్వర్యంలో గురువారం రాత్రి స్థానిక గాంధీనగర్ వి.హెచ్. గ్రంథాలయంలో 'మ్యూజికల్ సరిగమల సప్త స్వరాలు' మకుటంతో సినీ సంగీత విభావరి గ్రాండ్ గా జరిగింది. కార్యక్రమంలో ఎం.వెంకటేష్, కె.వి.రమణబాబు, మల్లేశ్వరి బొబ్బిలి, రంజాన్ బీ, సుమలత, రవికుమార్, జయంతి చక్రవర్తి తదితరులు పాటలు పాడి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 453/ 2025, I. A. No. 456/2025, I. A. No. 462/2025 In O.S. No.19/2016

Between:
పెదముల్లు లక్ష్మీ వగైరా ....పిటీషనర్స్/వాదులు
మరియు
యెండూరి సూర్య ప్రకాశరవు వగైరా .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

TO.,
రెస్పాండెంట్స్/ప్రతివాదుల నెం.10,16,27:
10) యెండూరి వెంకటమెహెర్ బాబా, S/o. సత్యనారాయణమూర్తి, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
16) యెండూరి బెనర్జీరావు, S/o. నరసింహారావు, బంటుమిల్లి, కల్పన దియేటర్ ఎదురు, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
27) యెండూరి వెంకట రాజీవ్ S/o. యెండూరి వెంకటమెహెర్ బాబా, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబర్లలో పై అడ్రస్‌లు గల 10, 16, 27వ రెస్పాండెంట్స్‌కు/ప్రతివాదులకు నోటీసు నిమిత్తం ది.31-12-2025 నకు వాయిదా అయియున్నది. కావున పై అడ్రస్‌లు గల రెస్పాండెంట్స్ /ప్రతివాదులు ది. 31-12-2025న ఉదయం గం॥10.30 ని॥లకు 9వ అదనపు కృష్ణా జిల్లా జడ్జి గారి కోర్టు యందు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలియ జేయగలరు. లేనియెడల మీపరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :31-12-2025
వెలివెల రాంప్రసాద్,
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
విజయవాడ.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 453/ 2025, I. A. No. 454/2025, I. A. No. 463/2025 In O.S. No.19/2016

Between:
పెదముల్లు లక్ష్మీ వగైరా ....పిటీషనర్స్/వాదులు
మరియు
యెండూరి సూర్య ప్రకాశరవు వగైరా .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

TO.,
రెస్పాండెంట్స్/ప్రతివాదుల నెం.10,16,27:
10) యెండూరి వెంకటమెహెర్ బాబా, S/o. సత్యనారాయణమూర్తి, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
16) యెండూరి బెనర్జీరావు, S/o. నరసింహారావు, బంటుమిల్లి, కల్పన దియేటర్ ఎదురు, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
27) యెండూరి వెంకట రాజీవ్ S/o. యెండూరి వెంకటమెహెర్ బాబా, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబర్లలో పై అడ్రస్‌లు గల 10, 16, 27వ రెస్పాండెంట్స్‌కు/ప్రతివాదులకు నోటీసు నిమిత్తం ది.31-12-2025 నకు వాయిదా అయియున్నది. కావున పై అడ్రస్‌లు గల రెస్పాండెంట్స్ /ప్రతివాదులు ది. 31-12-2025న ఉదయం గం॥10.30 ని॥లకు 9వ అదనపు కృష్ణా జిల్లా జడ్జి గారి కోర్టు యందు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలియ జేయగలరు. లేనియెడల మీపరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :31-12-2025
వెలివెల రాంప్రసాద్,
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
విజయవాడ.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 453/ 2025, I. A. No. 455/2025, I. A. No. 464/2025 In O.S. No.19/2016

Between:
పెదముల్లు లక్ష్మీ వగైరా ....పిటీషనర్స్/వాదులు
మరియు
యెండూరి సూర్య ప్రకాశరవు వగైరా .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

TO.,
రెస్పాండెంట్స్/ప్రతివాదుల నెం.10,16,27:
10) యెండూరి వెంకటమెహెర్ బాబా, S/o. సత్యనారాయణమూర్తి, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
16) యెండూరి బెనర్జీరావు, S/o. నరసింహారావు, బంటుమిల్లి, కల్పన దియేటర్ ఎదురు, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
27) యెండూరి వెంకట రాజీవ్ S/o. యెండూరి వెంకటమెహెర్ బాబా, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబర్లలో పై అడ్రస్‌లు గల 10, 16, 27వ రెస్పాండెంట్స్‌కు/ప్రతివాదులకు నోటీసు నిమిత్తం ది.31-12-2025 నకు వాయిదా అయియున్నది. కావున పై అడ్రస్‌లు గల రెస్పాండెంట్స్ /ప్రతివాదులు ది. 31-12-2025న ఉదయం గం॥10.30 ని॥లకు 9వ అదనపు కృష్ణా జిల్లా జడ్జి గారి కోర్టు యందు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలియ జేయగలరు. లేనియెడల మీపరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :31-12-2025
వెలివెల రాంప్రసాద్,
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
విజయవాడ.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 453/ 2025, I. A. No. 456/2025, I. A. No. 465/2025 In O.S. No.19/2016

Between:
పెదముల్లు లక్ష్మీ వగైరా ....పిటీషనర్స్/వాదులు
మరియు
యెండూరి సూర్య ప్రకాశరవు వగైరా .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

TO.,
రెస్పాండెంట్స్/ప్రతివాదుల నెం.10,16,27:
10) యెండూరి వెంకటమెహెర్ బాబా, S/o. సత్యనారాయణమూర్తి, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
16) యెండూరి బెనర్జీరావు, S/o. నరసింహారావు, బంటుమిల్లి, కల్పన దియేటర్ ఎదురు, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
27) యెండూరి వెంకట రాజీవ్ S/o. యెండూరి వెంకటమెహెర్ బాబా, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబర్లలో పై అడ్రస్‌లు గల 10, 16, 27వ రెస్పాండెంట్స్‌కు/ప్రతివాదులకు నోటీసు నిమిత్తం ది.31-12-2025 నకు వాయిదా అయియున్నది. కావున పై అడ్రస్‌లు గల రెస్పాండెంట్స్ /ప్రతివాదులు ది. 31-12-2025న ఉదయం గం॥10.30 ని॥లకు 9వ అదనపు కృష్ణా జిల్లా జడ్జి గారి కోర్టు యందు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలియ జేయగలరు. లేనియెడల మీపరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :31-12-2025
వెలివెల రాంప్రసాద్,
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
విజయవాడ.విజయవాడ.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 453/ 2025, I. A. No. 454/2025, I. A. No. 457/2025 In O.S. No.19/2016

Between:
పెదముల్లు లక్ష్మీ వగైరా ....పిటీషనర్స్/వాదులు
మరియు
యెండూరి సూర్య ప్రకాశరవు వగైరా .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

TO.,
రెస్పాండెంట్స్/ప్రతివాదుల నెం.10,16,27:
10) యెండూరి వెంకటమెహెర్ బాబా, S/o. సత్యనారాయణమూర్తి, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
16) యెండూరి బెనర్జీరావు, S/o. నరసింహారావు, బంటుమిల్లి, కల్పన దియేటర్ ఎదురు, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
27) యెండూరి వెంకట రాజీవ్ S/o. యెండూరి వెంకటమెహెర్ బాబా, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబర్లలో పై అడ్రస్‌లు గల 10, 16, 27వ రెస్పాండెంట్స్‌కు/ప్రతివాదులకు నోటీసు నిమిత్తం ది.31-12-2025 నకు వాయిదా అయియున్నది. కావున పై అడ్రస్‌లు గల రెస్పాండెంట్స్ /ప్రతివాదులు ది. 31-12-2025న ఉదయం గం॥10.30 ని॥లకు 9వ అదనపు కృష్ణా జిల్లా జడ్జి గారి కోర్టు యందు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలియ జేయగలరు. లేనియెడల మీపరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :31-12-2025
వెలివెల రాంప్రసాద్,
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
విజయవాడ.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 453/ 2025, I. A. No. 455/2025, I. A. No. 458/2025 In O.S. No.19/2016

Between:
పెదముల్లు లక్ష్మీ వగైరా ....పిటీషనర్స్/వాదులు
మరియు
యెండూరి సూర్య ప్రకాశరవు వగైరా .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

TO.,
రెస్పాండెంట్స్/ప్రతివాదుల నెం.10,16,27:
10) యెండూరి వెంకటమెహెర్ బాబా, S/o. సత్యనారాయణమూర్తి, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
16) యెండూరి బెనర్జీరావు, S/o. నరసింహారావు, బంటుమిల్లి, కల్పన దియేటర్ ఎదురు, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
27) యెండూరి వెంకట రాజీవ్ S/o. యెండూరి వెంకటమెహెర్ బాబా, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబర్లలో పై అడ్రస్‌లు గల 10, 16, 27వ రెస్పాండెంట్స్‌కు/ప్రతివాదులకు నోటీసు నిమిత్తం ది.31-12-2025 నకు వాయిదా అయియున్నది. కావున పై అడ్రస్‌లు గల రెస్పాండెంట్స్ /ప్రతివాదులు ది. 31-12-2025న ఉదయం గం॥10.30 ని॥లకు 9వ అదనపు కృష్ణా జిల్లా జడ్జి గారి కోర్టు యందు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలియ జేయగలరు. లేనియెడల మీపరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :31-12-2025
వెలివెల రాంప్రసాద్,
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
విజయవాడ.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 453/ 2025, I. A. No. 456/2025, I. A. No. 459/2025 In O.S. No.19/2016

Between:
పెదముల్లు లక్ష్మీ వగైరా ....పిటీషనర్స్/వాదులు
మరియు
యెండూరి సూర్య ప్రకాశరవు వగైరా .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

TO.,
రెస్పాండెంట్స్/ప్రతివాదుల నెం.10,16,27:
10) యెండూరి వెంకటమెహెర్ బాబా, S/o. సత్యనారాయణమూర్తి, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
16) యెండూరి బెనర్జీరావు, S/o. నరసింహారావు, బంటుమిల్లి, కల్పన దియేటర్ ఎదురు, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
27) యెండూరి వెంకట రాజీవ్ S/o. యెండూరి వెంకటమెహెర్ బాబా, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబర్లలో పై అడ్రస్‌లు గల 10, 16, 27వ రెస్పాండెంట్లకు/ప్రతివాదులకు నోటీసు నిమిత్తం ది.31-12-2025 నకు వాయిదా అయియున్నది. కావున పై అడ్రస్‌లు గల రెస్పాండెంట్లు /ప్రతివాదులు ది. 31-12-2025న ఉదయం గం॥10.30 ని॥లకు 9వ అదనపు కృష్ణా జిల్లా జడ్జి గారి కోర్టు యందు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలియ జేయగలరు. లేనియెడల మీపరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :31-12-2025
వెలివెల రాంప్రసాద్,
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
విజయవాడ.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 453/ 2025, I. A. No. 454/2025, I. A. No. 460/2025 In O.S. No.19/2016

Between:
పెదముల్లు లక్ష్మీ వగైరా ....పిటీషనర్స్/వాదులు
మరియు
యెండూరి సూర్య ప్రకాశరవు వగైరా .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

TO.,
రెస్పాండెంట్స్/ప్రతివాదుల నెం.10,16,27:
10) యెండూరి వెంకటమెహెర్ బాబా, S/o. సత్యనారాయణమూర్తి, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
16) యెండూరి బెనర్జీరావు, S/o. నరసింహారావు, బంటుమిల్లి, కల్పన దియేటర్ ఎదురు, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
27) యెండూరి వెంకట రాజీవ్ S/o. యెండూరి వెంకటమెహెర్ బాబా, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబర్లలో పై అడ్రస్‌లు గల 10, 16, 27వ రెస్పాండెంట్లకు/ప్రతివాదులకు నోటీసు నిమిత్తం ది.31-12-2025 నకు వాయిదా అయియున్నది. కావున పై అడ్రస్‌లు గల రెస్పాండెంట్లు /ప్రతివాదులు ది. 31-12-2025న ఉదయం గం॥10.30 ని॥లకు 9వ అదనపు కృష్ణా జిల్లా జడ్జి గారి కోర్టు యందు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలియ జేయగలరు. లేనియెడల మీపరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :31-12-2025
వెలివెల రాంప్రసాద్,
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
విజయవాడ.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. A. No. 453/ 2025, I. A. No. 455/2025, I. A. No. 461/2025 In O.S. No.19/2016

Between:
పెదముల్లు లక్ష్మీ వగైరా ....పిటీషనర్స్/వాదులు
మరియు
యెండూరి సూర్య ప్రకాశరవు వగైరా .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

TO.,
రెస్పాండెంట్స్/ప్రతివాదుల నెం.10,16,27:
10) యెండూరి వెంకటమెహెర్ బాబా, S/o. సత్యనారాయణమూర్తి, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
16) యెండూరి బెనర్జీరావు, S/o. నరసింహారావు, బంటుమిల్లి, కల్పన దియేటర్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.
27) యెండూరి వెంకట రాజీవ్ S/o. యెండూరి వెంకటమెహెర్ బాబా, డోర్ నెం. 5-2, పాచ్చాపురం, మల్లేశ్వరం పోస్ట్, కృత్తివెన్ను మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబర్లలో పై అడ్రస్‌లు గల 10, 16, 27వ రెస్పాండెంట్లకు/ప్రతివాదులకు నోటీసు నిమిత్తం ది.31-12-2025 నకు వాయిదా అయియున్నది. కావున పై అడ్రస్‌లు గల రెస్పాండెంట్లు /ప్రతివాదులు ది. 31-12-2025న ఉదయం గం॥10.30 ని॥లకు 9వ అదనపు కృష్ణా జిల్లా జడ్జి గారి కోర్టు యందు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలియ జేయగలరు. లేనియెడల మీపరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :31-12-2025
వెలివెల రాంప్రసాద్,
పిటీషనర్స్/వాదుల తరపున న్యాయవాది,
విజయవాడ.

ఇన్నోట్రైబ్ ప్రారంభానికి శ్రీకారం



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్), విజయవాడ ఇన్నోట్రైబ్ కార్యక్రమ ప్రారంభానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆర్‌టిఐహెచ్, విజయవాడ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.కృష్ణ, అతిథులుగా ఆ సంస్థ ఇన్నోవేషన్ హబ్ హెడ్ దోనేపూడి రవితేజ, పార్ట్నర్‌షిప్స్ హెడ్ టి.నందన్ పాల్గొన్నారు. 'స్పార్క్ టర్నింగ్ ఐడియాస్ ఇన్ టూ వైయబుల్ వెంచర్స్' పేరిట స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రముఖ కళాశాలలతో ఆర్టిఐహెచ్ విజయవాడ కలిసి పని చేస్తూ ఆవిష్కరణ ఆధారిత ఆంధ్రప్రదేశ్ అనే భావనను కలుగజేస్తుందని కృష్ణ తెలిపారు. ఈ భాగస్వామ్యాల ద్వారా విద్యా సంబంధిత వ్యవస్థలో ఆవిష్కరణ, వ్యాపారాత్మకతను పెంపొందించడం సాధ్యపడుతుందని, విద్యార్థులలో దాగి ఉన్న ఆవిష్కరణ, సాంకేతిక ఉద్యమ కర్తలను ప్రోత్సహించడం, వారికి అవసరమైన నిధుల సహాయాన్ని కల్పించడం, హ్యాకథాన్లు, స్టార్టప్ బూట్ క్యాంపులు నిర్వహించడం, ఇన్నోవేషన్ సవాళ్లను ఎదుర్కొనే నైపుణ్యంపై అవగాహన, తర్ఫీదు ఇచ్చే కార్యక్రమాలను నిర్వహించడం ఐఆర్‌టిహెచ్ లక్ష్యాలని పేర్కొన్నారు.

విద్యుద్ఘాతంతో ఒకరు మృతి

ప్రజాశక్తి-కోడూరు: విద్యుత్‌ఘాతానికి గురై ఒకరు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని పిట్టలంక గ్రామంలో చోటుచేసుకుంది. కోడూరు ఎస్సై చాణిక్య తెలిపిన వివరాల మేరకు బుధవారం రాత్రి గ్రామానికి చెందిన బడే పిచ్చేశ్వరరావు (54) ఆక్వా చెరువుల వద్ద పనిచేస్తున్న క్రమంలో ఎడమ చేతికి విద్యుత్ వైరు తగిలి విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందినట్లు తెలిపారు. కుమారుడు బడే గోపీనాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి-మొవ్వ: మండలంలో జరుగుతున్న రెండు రహదారుల పనులను గురువారం రోడ్లు భవనాలశాఖ చీఫ్ ఇంజనీర్ వి.కే విజయశ్రీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్టేట్ హైవే నిధులు 3.5 కోట్ల రూపాయలతో కొనసాగుతున్న అయ్యంకి అడ్డరోడ్డు నుంచి మొవ్వ పిహెచ్సి వరకు 2.7 కిలోమీటర్ల రహదారి పనులను, నాబార్డ్ నిధులు 2.50 కోట్ల రూపాయలతో నిర్వహిస్తున్న కోసూరు నుంచి పెదముత్తేవి మీదుగా కొండవరం వెళ్లే 5.52 కిలోమీటర్ల రహదారి పనులను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ జీవి భాస్కరరావు, ఈఈ లోకేశ్వరరావు, డిఈఈ సంగీత, ఏఈ సురేష్‌బాబు పాల్గొన్నారు.

నాట్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-గుడివాడ: నాట్స్ సంఘం ద్వారా ఇప్పటికే అనేక సేవ కార్యక్రమలు నిర్వహించడం జరిగిందని, పుట్టిన ఊరు గుడివాడకు మంచి చేయాలనే ఉద్దేశంతో పేదప్రజలకు ఉచితంగా మెడికల్ క్యాంపుల ద్వార ఉచితంగా మందులు కుడా అందజేస్తున్నట్లు ఉత్తర అమెరిక తెలుగు సంఘం చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షుడు మందాడి శ్రీహరి, గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, యడ్లపల్లి శ్రీహర్ష, అడుసుమిల్లి రమేష్‌లు తెలిపారు. గురువారం స్థానిక ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గుడివాడను వదలి 25 సంవత్సరాలు అయ్యిందన్నారు. పుట్టిన ఊరుకు ఏదైన సేవను చేయాలనే ఉద్ధేశంతో 33 మల్టీస్పెషాలిటి ఆసుపత్రుల వైద్యులచే ప్రత్యేకంగా వైద్య టెస్టులు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు సుమారు వంద మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మందాడి కిరణ్, సజ్జా సునీల్, నిమ్మగడ్డ సత్యసాయి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



ప్రజాశక్తి-గుడివాడ: ఈనెల 21వ తేదీన జరిగే పోలియో డేను విజయవంతం చేయాలని గుడివాడ, పామర్రు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాపిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డలోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో పోలియో డే ప్రచార పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో బూత్‌లలో ఐదేళ్లలోపు చిన్నారులు అందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, మెడికల్ ఆఫీసర్ సురేష్, మున్సిపల్ ఎంఈ ప్రసాద్, డాక్టర్ శ్వేత, ఎంవి ప్రసాద్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చాట్ల రమేష్ పాల్గొన్నారు.

పమిడిముక్కల: ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు ఈ నెల 21వ తేదీన పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల అన్నారు గురువారం మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు మండల అధికారులు పాల్గొని పోలియో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సీతారామరాజు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-మోపిదేవి: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించినందుకు మోపిదేవి తాసిల్దార్ హరినాథ్‌ను మోపిదేవి పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. గురువారం మోపిదేవి రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్‌ను కలిసి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వెంకటాపురం రైతు సేవా కేంద్రం పరిధిలో పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి నగదు చెల్లించడం జరిగిందన్నారు. ధాన్యాన్ని సకాలంలో రైతు సేవా కేంద్రం నుండి మిల్లుకు తరలించేలా పూర్తిస్థాయిలో సహకరించిన తాసిల్దార్‌కు పిఎసిఎస్ చైర్ పర్సన్ శ్రీనివాసరావు అభినందనలు తెలియజేసి శాలువా, పూలమాలలతో సత్కరించారు.



మెకానిక్‌లకు శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: బీఏ6 బైక్‌లు మార్కెట్‌లో దూసుకుపోతున్నాయని వరుణ్ బజాజ్ గుడివాడ షోరూమ్ మేనేజర్ కిశోర్ అన్నారు. గురువారం గుడ్లవల్లేరు మండలంలోని మెకానిక్‌లకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అత్యిధిగా కష్ణాజిల్లా బైక్ మెకానిక్‌ల సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు(బుజ్జి) విచ్చేశారు. బీఏ6 వెహికల్ గూర్చి వివరించటమే ఈ సమావేశ ముఖ్యోద్దేశ్యమని మేనేజర్ కిశోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానిక్‌ల యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, జిల్లా సెక్రటరీ జానీ, జాయింట్ సెక్రటరీ సుభాని, సురేంద్ర, రాజారావు పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వేదికగా ప్రజాదర్బార్ కీలక పాత్ర పోషిస్తోందని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ అన్నారు.



గురువారం ఉదయం 4వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి హాజరై స్వయంగా ప్రజల సమస్యలు వింటూ, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పేద ప్రజలకు దొంగ పట్టాలిచ్చి నిలువునా మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వడ్లపట్ల గోపాలకృష్ణ, చలిమిశెట్టి రాజమణి, వ్యాస్, కొర్రపాటి సురేంద్ర, బత్తుల దుర్గారావు, నగీనా, కోడూరు వాసు, దేవరపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీల్లో కెబిఎన్ ప్రతిభ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇటీవల విశ్లేషక్ 2 కె 25 పేరుతో పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నిర్వహించిన అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీల్లో తమ విద్యార్థులు పలు



విభాగాల్లో బహుమతులు గెలుచు కున్నట్లు కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జానపద నృత్య విభాగంలో తమ విద్యార్థులు అలీ, హాసిని, బాలు, సుధీర్ ప్రథమ బహుమతి పొందినట్లు చెప్పారు. శాస్త్రీయ నృత్య విభాగంలో వై.కావ్య ద్వితీయ బహుమతి, రీల్స్ మేకింగ్ పోటీలో సాయిలత, శ్రావ్య, గౌతమి, నిఖిత, తన్మయి ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు చెప్పారు. విజేతలను కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకష్ణ, డ్రమటిక్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ మణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

సౌత్ కోస్ట్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జోనల్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ సౌత్ కొస్టల్ రైల్వే జోన్‌కు సౌత్ కోస్ట్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జోనల్ నూతన కమిటీని ప్రకటించింది. గురువారం విజయవాడ రైల్వే



ఆడిటోరియంలో జరిగిన 114వ జనరల్ కౌన్సిల్ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాఘవయ్య నూతన కార్యవర్గం వివరాలు ప్రకటించారు. జోనల్ ప్రెసిడెంట్ టి.వి.చంద్ర మౌలేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఆకుల రాఘవేంద్రరావు, జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య, జాయింట్ జనరల్ సెక్రటరీగా యడ్ల నాగేంద్ర బాబు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా ఎ.రాధిక సుప్రియ, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కె.నాగేశ్వర రావు, ట్రెజరర్ (కోశాధికారి) వై.సురేష్ బాబులతో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

మోటోరోలా స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొబైల్ టెక్నాలజీ, ఆవిష్కరణలలో అగ్రగామి అయిన మోటరోలా, మోటరోలా ఎడ్జ్ 70 స్మార్ట్ ఫోన్‌ను ప్రారంభించడం అభినందనీయమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ టి.ఎం.నరసింహన్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్మార్ట్ ఫోన్ నమ్మశక్యం కాని సొగసైన 5.99 ఎం ఎం అల్యూమినియం డిజైన్‌ను కలిగి ఉందని, అదే సమయంలో 40 గంటల బ్యాటరీ జీవితాన్ని అందిస్తుందని అన్నారు. వేగవంతమైన వైర్డ్, వైర్‌లెస్ఛార్జింగ్ తో,అన్ని లెన్స్‌లలో 4కె రికార్డింగ్‌తో సెగ్మెంట్‌లోనిఅత్యంత అధునాతన ట్రిపుల్ కెమెరాలు దీనిలో ఉన్నాయన్నారు. మోటరోలా ఎడ్జ్ 70, స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 4 ద్వారా ఆధా రితమై ప్రపంచంలోనే మొట్టమొదటి అల్ట్రా-థిన్ స్మార్ట్‌ఫోన్‌గా అవతరించిందని తెలిపారు. వివరాలకు అన్ని ఎలెక్ట్రానిక్ షోరూంలో సంప్రదించవచ్చని తెలిపారు.

బీమా చట్టాల సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : బీమా, బ్యాంకింగ్ కార్మిక సంఘాల జాయింట్ ఫ్రంట్ పిలుపు మేరకు విజయవాడ గవర్నర్‌పేటలోని ఎల్‌ఐసి కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో గురువారం నిరసన ప్రదర్శనలు జరిగాయి. బీమా చట్టం 1938, జీవిత బీమా కార్పొరేషన్ చట్టం 1956 , బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ చట్టం 1999, ఈ మూడు చట్టాలకు చేపట్టిన సవరణను బుధవారం పార్లమెంటు ఆమోదించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం, డివిజనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ సిహెచ్.కళాధర్ మాట్లాడుతూ ఈ సవరణ వెనుక ఉన్న నిజమైన ఉద్దేశ్యం ప్రమాదకరమైందని తెలిపారు. భారతదేశంలోని విలువైన దేశీయ పొదుపులను విదేశీ మూలధనానికి అప్పగించడమే దీని లక్ష్యమని అన్నారు. ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ ఎఫ్‌డిఐ వంద శాతానికి పెంచడం వల్ల భారత ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం చేకూరదని, పైగా బీమా చేసే



ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చదని తెలిపారు. ఈ చర్య వల్ల విదేశీ మూలధనం దేశీయ పొదుపులపై ఆధిపత్యాన్ని, నియంత్రణ పొందేందుకు వీలు కలుగుతుందని ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.శేఖర్ అన్నారు. ఎల్‌ఐసి యూనియన్ ఉపాధ్యక్షుడు తులసిరావు బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సిఎంఎ నూతన అధ్యక్షునిగా జిందాల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సిమెంట్ తయారీదారుల సంఘం (సిమెంట్ మాన్యుఫ్యాక్చరర్ అసోసియేషన్ సిఎంఎ) నూతన అధ్యక్షునిగా ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ జేఎస్ డబ్ల్యూ సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్‌ను ఎన్నుకున్నట్లు ఆ అసోసియేషన్ విజయవాడ చాప్టర్ ప్రతినిధులు వెల్లడించారు. అదే విధంగా సీఎంఏ ఉపాధ్యక్షుడిగా జెకె సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవపత్ సింఘానియాను ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు గురువారం జరిగిన వార్షిక జనరల్ బాడీ సమావేశంలో వీరిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. భారతీయ సిమెంట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించడానికి కొత్త శక్తిని, దృక్పథాన్ని తీసుకురావడానికి నూతన కార్యవర్గం నాయకత్వంలో తామంతా పనిచేస్తామని వెల్లడించారు.

పొగాకు వాడకంపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పొగాకు వాడటం వలన వచ్చే పరిణామాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఫిలిప్ మోరిస్ ఇండియాట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి ఎం.సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలతో పాటు, ఇతరులకు వచ్చే దుష్ఫలితాలపై అవగాహన కల్పించాలన్నారు. అక్రమ పొగాకు వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతుందని, దానిని నిరోధించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. నిషిద్ధ సిగరెట్ల హాట్‌స్పాట్‌లను గుర్తించేందుకు, అక్రమ సిగరెట్ల విస్తృతిని అంచనా వేసేందుకు సంస్థ మార్కెట్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకుంటోందని తెలిపారు.

మరణించిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ : అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు చనిపోతే ప్రజల సొమ్ముతో సహాయం అందించే ప్రభుత్వం, కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే ఆర్థిక సహాయం ఎందుకు ఇవ్వదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు ప్రశ్నించారు. భవన నిర్మాణ ప్రమాదంలో మృతి చెందిన వాంబే కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉదయ్ కుమార్ మృతదేహన్ని సిఐటియు బాబూరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి కె.దుర్గారావు, స్థానిక సిపిఎం కార్యదర్శి పీర్ సాహెబ్ సందర్శించి నివాళు లర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రమాదం జరిగిన వెంటనే సిఐటియు, సిపిఎం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నేతలు వెళ్లి కుటుంబానికి అండగా నిలిచారు. సంబంధిత భవన యజమానితో చర్చించి మృతుడు కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయం ఇప్పించటానికి కృషి చేశారు. వాంబే కాలనీకి చెందిన ఉదయ్ కుమార్ (37) రామకృష్ణాపురంలో రెండు రోజుల క్రితం భవన నిర్మాణ పని చేస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు మరణించాడు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. పలువురు భవన నిర్మాణ కార్మికులు నిర్మాణ పనుల్లో మృతి చెందటం బాధాకరమన్నారు. రూ.వెయ్యి కోట్లకుపైగా కార్మిక సంక్షేమ నిధిని ప్రభుత్వాలు దారి మళ్ళించాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను



పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినా, చేసిందేమీ లేదని చెప్పారు. మరణించిన భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు రూ. ఐదు లక్షలు సంక్షేమ నిధి నుండి సహాయం అందించాలనే నిబంధనలు ఉన్న అమలు చేయకపోవటం శోచనీయమన్నారు. రాష్ట్రంలో సహజ మరణాలు, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు ఇచ్చే సహాయం రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉదయ్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఎల్‌ఒసి పత్రాలు అందజేత

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : భవానీపురంలోని ఎంఎల్ఎ సుజనా కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలి కుటుంబానికి రూ.3,89,400 ఎల్‌ఒసిని అందజేశారు. 46వ డివిజన్ అంబేద్కర్ నగర్‌కు చెందిన సరళ (57) గుండె రక్త నాళాల సమస్యతో బాధ పడుతోంది. వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత ఇబ్బంది పడుతున్న ఆమె సీఎం సహాయ నిధి కోసం అర్జీ పెట్టుకున్నారు. ఎంఎల్ఎ సుజనా చొరవతో బాధితురాలికి తక్షణ వైద్య సాయం కింద నగదు మంజూరు చేశారు. ఈ మేరకు ఎల్వోసీ పత్రాలను ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అడ్డూరి శ్రీరామ్, అవ్వారూ శ్రీనివాసరావు, దుర్భ్యేల హుస్సేన్, పోతినేడు లోకేష్, సుజనా మిత్ర సప్పా శ్రీను పాల్గొన్నారు.

'చాత్తాడ శ్రీ వైష్ణవ సంఘం కార్పొరేషన్' ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ.. ఇప్పటికే పలు వెనుకబడిన సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం పలు కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్‌వి రావు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మరికొన్ని బీసీ కులాలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని, ఈ వరుసలో చాత్తాడ శ్రీ వైష్ణవ సామాజిక వర్గం ముందు వరుసలో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున చాత్తాడ శ్రీ వైష్ణవ సంఘం సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు కోసం విన్నపం చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.



పశ్చిమ తహశీల్దార్‌కు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: పశ్చిమ తహసీల్దార్ ఇంతియాజ్ పాషా డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది బదిలీ అయిన సందర్భంగా వెస్ట్ ఏమార్వో కార్యాలయ సిబ్బంది గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. వెస్ట్ డిప్యూటీ తహసీల్దార్ రిబకా రాణి ఆధ్వర్యంలో ఆర్ఐ హరీష్, సర్వేయర్ రవితేజ, సీనియర్ వి ఆరో ఓ సిరివెన్నల, మల్లికార్జున తో పాటు పలువురు విఆర్‌ఒలు, ఆఫీస్ సిబ్బంది ఇంతియాజ్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

బోగస్ సొసైటీపై దర్యాప్తు చేపట్టాలి : వైసిపి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : శ్రీలక్ష్మీరామ కో-ఆపరే టివ్ బిల్డింగ్ సొసైటీ ఒక ఫేక్ సొసైటీ అని వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు పోతిన వెంకట మహేష్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఆధారాలతో సహా ఓ వీడియో విడుదల చేశారు. ఫేక్ సొసైటీపై దర్యాప్తు చేసి 42 ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సొసైటీ వ్యవస్థాపక సభ్యులు 67 మందిని తొలగించి కొత్తగా 52 మంది సభ్యులను ఎలా చేర్చటంలో అప్పటి కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ ఎల్ పాండురంగారావు పాత్ర ఏంటని ప్రశ్నించారు. సొసైటీ వ్యవస్థాపకుడు ఆదిశేషు మరణం తరువాత దానిని కాజేయాలని కుట్రపూరిత, స్వార్థ ప్రయత్నాలకు ఆయన దగ్గర పని చేసిన సజ్జనరాజు సహకరించిన మాట నిజం కాదా? అని ప్రశ్నించారు. సొసైటీ ప్రెసిడెంట్గా 2014లో వెంకట శ్రీనివాసరావు ఉన్నప్పుడు, ఇటీవల కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ అధికారులు అదే ఏడాది నంబూరు తిరుమలరావును ప్రెసిడెంట్గా ఎలా ప్రకటించారన్నారు. మహదేవు హరి మైనర్‌గా ఈ సొసైటీలో సభ్యులు కావడం విడ్డూరంగా ఉందని అనుమానాలను వ్యక్తం చేశారు.

వైబ్రేన్స్ ఇంటర్ కాలేజీ ఫెస్ట్ 2కె26 ప్రారంభం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : విజయవాడ పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న వైబ్రేన్స్ ఇంటర్ కాలేజీ ఫెస్ట్ 2కె26కు



సంబంధించిన ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. జనవరి 7, 8 తేదీల్లో ఇంటర్ కాలేజీ ఫెస్టివల్ జరగనుంది. ఈ కార్యక్రమంలో సాంకేతికకు ప్రతీకగా డ్రోన్ ద్వారా బ్యానర్ లిఫ్ట్ నిర్వహించారు. అనంతరం ఉత్సాహభరితంగా వైబ్రేన్స్ అక్షరాల ఆవిష్కరణ జరిగింది. దీనికి కొనసాగింపుగా వైబ్రేన్స్ 2కె26 పోస్టర్, ట్రైలర్ను ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవంలో క్రీడా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొట్టి సురేంద్ర కుమార్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సి.ఎ డాక్టర్ చిట్టా అమర్ సుధీర్, ట్రెజరర్ శ్రీ ఖాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డా. యస్, శరవణ కుమార్ సంయుక్తంగా కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డేటా సైన్స్ విభాగాధిపతి డా. షేక్ అక్బర్, ఏఐ అండ్ ఎంఎల్ విభాగాధిపతి డా వి.నవ్య శ్రీ, ఫిజికల్ డైరెక్టర్ విక్టర్ జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపునివ్వాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కలక్టరేట్ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టెట్ పరీక్షపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారం పెరుగుతోందని, వాటిని వెంటనే తొలగించాలన్నారు.


కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

అలాగే ఎస్సెస్సీ 100 డేస్ యాక్షన్ ప్లాన్‌ను సెలవు దినాలకు వర్తింపజేయకుండా మినహాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎమ్‌డి షౌకత్ హుస్సేన్, బి.కనకారావు మాట్లాడుతూ బదిలీ అయ్యి ఇంకా రిలీవ్ కాని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులపై పెరుగుతున్న తీవ్రమైన వత్తిడిని తగ్గించాలన్నారు. సింగిల్ టీచర్లకు సెలవుల మంజూరులో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కూడా యుటీఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు జె.లెనిన్‌బాబు, జిల్లా సహాధ్యక్షులు నీలం ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శులు ఎల్.నరేంద్ర, ఏవి.వరలక్ష్మి, పివి.రమణ పాల్గొన్నారు.

మండలస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి: సాంకేతికత ద్వారా వినియోగదారులకు సమర్ధవంతమైన మరియు సత్వర న్యాయం అనే అంశంపై తెలుగు, ఇంగ్లీష్ భాషలలో బంటుమిల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను గురువారం నిర్వహించారు. ఇంగ్లీష్ మాధ్యమ విభాగంలో కొమ్మారెడ్డి విద్యార్థి ప్రత్తి మహిధర్ (8 వ తరగతి) వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థిని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ శోభ, కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య, డైరెక్టర్ కొమ్మారెడ్డి హరణి అభినందించారు. అలాగే సెయింట్ జాన్స్ విద్యార్థులు విజయం సాధించారు. వ్యాసరచనలో మొదటి స్థానం పులి భరత్ (9వ తరగతి), రెండవ స్థానం దీక్ష, నిస్సి కీర్తన (9వ తరగతి) గెలుపొందారు. డిబేట్ విభాగంలో జ్ఞానామృత ద్వితీయ స్థానంలో (8వ తరగతి) గెలుపొందారు. విద్యార్థులను స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జాన్సీ, కరస్పాండెంట్ సాబు జాన్ అభినందించారు.



నేడు డిఆర్‌సి సమావేశం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ (డిఆర్‌సి) సమావేశం శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ బాలాజీ తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

ఉద్యోగుల గ్రీవెన్స్ వాయిదా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈ నెల 19వ తేదీ శుక్రవారం జరగాల్సిన ఉద్యోగుల గ్రీవెన్స్ దినాన్ని 22వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. 19న జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం (డిఆర్‌సి) నిర్వహిస్తున్నందున ఉద్యోగుల గ్రీవెన్స్ దినాన్ని వచ్చే సోమవారం 22వ తేదీ ఉదయం 9:30 గంటలకు కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు

బాల్య వివాహాలు సాంఘిక దురాచారమే కాక నేరమని ఐసీడీసీపీయు అధికారి వి.ప్రశాంతి అన్నారు. బాల వివాహ ముక్త భారత్ వంద రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా కడవకొల్లు, ముదునూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వి ద్యార్థులకు బాల్య వివాహాల వలన దుష్పరిణామాల పై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చేయడం నేరమని, బాలికల ఆరోగ్యానికి కలిగే దుష్ఫరిమాణాలపై స వివరంగా తెలియజేసి బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు అంద రూ సహకరించాలన్నారు. హెచ్‌ఎం శకుంతలదేవి, ఎంఎస్కె యు. నాగలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్వైజర్ బి.బేబీసరోజిని, సీహెచి ప్రత్యూష, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలి : డివైఇఒ

ప్రజాశక్తి-గుడివాడ: ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులలో ఉత్తీర్ణతను గణనీయంగా పెంచే ఉద్దేశంతో ప్రత్యేకంగా చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను ఉపాధ్యాయులందరూ చిత్తశుద్ధితో విజయవంతం చేయాలని గుడివాడ డివిజన్ ఉప విద్యాశాఖధికారి కె.రవికుమార్ అన్నారు. గురువారం ఏజికె మున్సిపల్ పాఠశాలలో గుడివాడ డివిజన్లోని హిందీ ఉపాధ్యాయులకు జరుగుతున్న ఓరియంటేషన్ క్లాసెస్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత కోసం సబ్జెక్టు ఉపాధ్యాయులకు ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హిందీ సబ్జెక్టులో 98శాతం ఉత్తీర్ణత శాతం ఉంటుందని, దానికి తగ్గట్టుగా ప్రతి విద్యార్థికి కూడా ఎక్కువ మార్కులు వచ్చే విధంగా ఉపాధ్యాయుల కషి చేయాలన్నారు. ఈ ఓరియంటేషన్ తరగతులకు గుడివాడ డివిజన్లోని 63 పాఠశాలలోని 78 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కామన్ పరీక్షల బోర్డు కార్యదర్శి విజయ్, గుడివాడ ఎంఈఓ 1 సిహెచ్ రజిని, ఎంఈఓ 2 బి.బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.నరేంద్రబాబు, అప్ కాస్ట్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్లు షేక్ మేరా హుస్సేన్, రమణ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డివైఇఒ రవికుమార్

ఉయ్యూరు: మార్చిలో జరుగనున్న పదవ తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీవైఈఓ పద్మారాణి అన్నారు. పదవతరగతి వంద రోజుల కార్యాచరణల భాగంగా ఏడురోజుల పాటు జరిగే సబ్జెక్టు టీచర్ల శిక్షణ తరగతులను ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పద్మారాణి ప్రారంభించారు. డివిజన్ పరిధిలో ఏడు మండలాలకు చెందిన 65 మంది హిందీ ఉపాధ్యాయులు తొలిరోజు శిక్షణకు హాజరైనారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్.దుర్గాసాగర్, హెచ్ ఎం టీవీ నాగేశ్వరరావు, పర్యవేక్షించగా విషయం నిపుణులుగా శివాజీ, లలిత వ్యవహరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా అవనిగడ్డలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవనిగడ్డ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'విద్యుత్తు పొదుపు-ప్రగతికి మలుపు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఏడిఈ ఎన్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొని అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్‌వివి సత్యనారాయణ, జూనియర్ ఇంజనీర్ టి.ప్రసాద్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మత్తి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



సిఐటియు వాల్‌పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-బంటుమిల్లి: విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో సిఐటియు వాల్‌పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు లంకదాసు అజయ్‌ఘోష్, మంగళ రాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమ్మలపాటి రవి, సాహిద్, కృష్ణ, బొడ్డు నాగరాజు, ఎం.ప్రసాద్, కే.నాగభూషణం, బి.నాగేంద్ర కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



రేపు అవనిగడ్డ మండల సమావేశం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీపీ తుంగల సుమతి దేవి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో ఎం.మరియాదేవి తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి సమాచారంతో రావలసిందిగా ఎంపీడీవో కోరారు.

ఫ్యామిలీ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ

మొవ్వ మండలంలోని 16 సచివాలయాల్లో గురువారం నుంచి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. ఈ సర్వేలో ఆ కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలను సేకరించి త్వరలో ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. 2014లో నిర్వహించిన ప్రజా సాధికారిక సర్వే మాదిరిగానే ఈ సర్వే నిర్వహించనున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి బుధవారం ఎంపీడీవో డి.సుహాసిని ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.

జనసేన ఆహ్వాన కమిటీలో శీనుకు చోటు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్: పదవి 'బాధ్యత పేరుతో ఈ నెల 22వ తేదీన మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశానికి ఆహ్వాన కమిటీని రూపొందించారు. అందులో మచిలీపట్నం చెందిన వికృతి శ్రీనివాసరావు అలియాస్ కొరియర్ శీనుకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నామినేటెడ్ పదవులు పొందిన వారికి ఈ సమావేశం ద్వారా తగిన దిశా నిర్దేశం చేస్తారు. ఈ సమావేశానికి ఆహ్వాన కమిటీ సభ్యులుగా చిల్లపల్లి శ్రీనివాస్, గంజి చిరంజీవి, అమ్మిశెట్టి వాసు, వై.శ్రీనివాస్, రావి సౌజన్య, మల్లెపు విజయలక్ష్మి, వికృతి శ్రీనివాస్ నియమితులయ్యారు.



'నాట్స్' సేవలు అభినందనీయం

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-గుడివాడ

కన్నతల్లి, జన్మభూమిని ఎన్నటికీ మరువరాదనిమాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. గురువారం స్థానిక సత్యనారాయణపురంలోని ఐఎంఏ హాల్లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరాన్ని పద్మవిభూషణ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య దశలో తన జీవన శైలిని సభ ముఖంగా వివరించారు. జై ఆంధ్ర ఉద్యమం నుండి గుడివాడ అంటే నాకు ఇష్టమని, విద్యార్థి ఉద్యమంలో ఎక్కువగా గుడివాడ వచ్చానన్నారు. ఆధునికంగా ఎంత ముందుకు సాగుతున్న నేటి యువతరం ప్రకృతి సమతుల్యతను పాటిస్తూ, కుటుంబ వ్యవస్థలను కాపాడుకోవాలన్నారు. ఏ స్థాయికి చేరుకున్న మూలాలను మర్చిపోకూడదన్నారు. జీవన శైలి మారిన ఆహారపు అలవాట్లతో కొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయనీ, ప్రకృతి సమతుల్యత కనుమరుగవుతున్న రోజుల్లో ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. నేటి యువతరం కుటుంబ వ్యవస్థను కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, వెనిగండ్ల రాము మాట్లాడుతూ విలువలతో చేసే ప్రతి పనిలో అందరి పాత్ర ఉండాలన్నారు. నేడు నాట్స్ ఆధ్వర్యంలో చేసే కార్యక్రమాలకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అనంతరం నాట్స్ ప్రతినిధులు, గుడివాడ ఐఎంఏ పెద్దలు వెంకయ్యనాయుడుకు గౌరవ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, నాట్స్ చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షుడు మందాడి శ్రీహరి, గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, టిడిపి పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు, మజ్జాడ నాగరాజు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి రసురేంద్రబాబు, ఐఎంఏ వైద్యులు డాక్టర్ మన్నెం భవానిశంకర్, డాక్టర్ పాలడుగు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

కంటి సమస్యలను అశ్రద్ధ చేయొద్దు

ప్రజాశక్తి-కోడూరు: విద్యార్థి దశలో ఏర్పడే కంటి సమస్యలను అశ్రద్ధ చేయవద్దని వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్, ఎన్టీఆర్ జిల్లా గవర్నర్ ఎ.విజయలక్ష్మి అన్నారు. మండలంలోని కోడూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, లింగారెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో విజయవాడ సన్‌రైజ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించి 300 మంది విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించి కంటి సమస్యలున్న 30 మంది విద్యార్థులను గుర్తించారు. విజయవాడ సన్రైజ్ వాకర్స్ క్లబ్ ప్రతినిధి యర్రంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో విజయవాడ వాసన్ ఐ కేర్ ఆస్పత్రి ప్రతినిధి వినోద్, నేత్ర వైద్యులు నితిన్ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సన్రైజ్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కృష్ణ, పి.మంగయ్య, బాలాజీ, డాక్టర్ బండి రామ్మోహనరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నాంచారయ్య పాల్గొన్నారు.




సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ తహశీల్దార్ కార్యాలయంలో సిసి కెమెరాల ఏర్పాటుకు సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా ఒక్కో కార్యాలయంలో మూడు కెమెరాలను అమర్చారు. వీటి ద్వారా రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించడంతో పాటు భద్రతను కట్టుదిట్టం చేయనున్నారు. ఈ కెమెరాల నిర్వహణ నేరుగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఉండనుంది. దీనివల్ల జవాబుదారీతనం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయి.

ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : టిడిపి జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధను రెడ్డిగూడెం నాయకులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి గురువారం వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపి



బలోపేతానికి గద్దె అనురాధ అంకిత భావంతో పనిచేస్తూ.. ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు విజన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆమె నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతమై, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డిసి చైర్మన్ నరెడ్ల బాలకృష్ణారెడ్డి, రెడ్డిగూడెం పంచాయతీ వార్డు సభ్యులు ఉయ్యూరు రామమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని నాగులూరు హైస్కూల్‌లో విస్సన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్ అన్నవరపు కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు రాయల అరుణ కుమారి, వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు, లయన్ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

హెల్మెట్ ధారణపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకటేశ్వర్లు తెలిపారు. జగ్గయ్యపేట పట్టణ పరిధిలో ఎస్ఐ రాజు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రజల్లో హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా లిటిల్ ఏంజెల్ స్కూల్ విద్యార్థుల సహకారంతో జగ్గయ్యపేట పట్టణంలోని యన్‌టిఆర్ సర్కిల్ వద్ద ప్లకార్డులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించిన వారికి పువ్వులు పంపిణీ చేశారు.

విద్యా రంగంలో కాకతీయ-అపోలోకు సుదీర్ఘ ప్రస్థానం

- కాపా రవీంద్ర బాబు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో 40 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర సృష్టించిందని కాకతీయ-అపోలో విద్యా సంస్థల వ్యవస్థాపకులు కాపా రవీంద్ర బాబు అన్నారు. గురువారం నందిగామలో



పాఠశాల ఆవరణలో జరిగిన మీడియా సమావేశంలో కాపా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత కాకతీయ విద్యాసంస్థలకు దక్కిందన్నారు. భారత దేశంలో కాకుండా అమెరికా, లండన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాల్లో తమ విద్యార్థులు స్థిరపడ్డారని తెలిపారు. 2019 కాకతీయ విద్యా సంస్థలో సిబిఎస్ ప్రవేశం పెట్టాడం జరిగిందన్నారు. కాకతీయ విద్యాసంస్థల్లో చదివే పిల్లలు అందరూ రైతు కుటుంబంలో నుంచి వచ్చిన వారేనని తెలిపారు. కాకతీయ -అపోలో విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు ఎక్కడ ఉన్న ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాపా భారతి, డైరెక్టర్లు కాపా కార్తీక్, కాపా స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : సిఐటియు అఖిల భాత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తిరువూరులో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం ప్రచార జాత నిర్వహించారు. ఫ్యాక్టరీ సెంటర్ నుంచి నగర పంచాయతీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి మహాసభల ప్రాధాన్యతను వివరించారు. విశాఖపట్నంలో జనవరి 4న లక్షలాది మందితో జరుగనున్న హిరంగ సభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వీ భద్రం, బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు నష్టదాయకమైన 4 లేబర్ కోడ్స్ తీసుకురావడం దుర్మార్గమైన చర్యని, దేశవ్యాప్తంగా పోరాడి సాధించుకున్న కార్మిక పని గంటలు పెంచడం శోచనీయమని పేర్కొన్నారు. మహిళలకు పగలే రక్షణలేని పరిస్థితుల్లో నైట్ షిఫ్ట్‌లో కూడా పనిచేయాలని



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానం చేయడం చాలా దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ సభ్యులు మరకల ఇశ్రాయేలు, బల్లిపర రమేష్, బాబు, గురవయ్య, ఆనందరావు, జమలయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ముస్లిములను దేశ ద్రోహులుగా చిత్రీకరించడం సరికాదు : ఆవాజ్

ప్రజాశక్తి-వీరులపాడు : భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింలు కీలక పాత్ర పోషించారని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా చిస్తీ తెలిపారు. వీరులపాడు మండలం జుజ్జూరు మండల కేంద్రంలో బుధవారం రాత్రి లాల్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సభలో సయ్యద్ నజీర్ అహ్మద్ రచించిన 'అల్లూరికి అండగా ఫజుల్లా ఖాన్- షేక్ మదీనా చరిత్ర' పుస్తకాన్ని మహమ్మద్ అబ్దుల్లా చిష్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడిన అల్లూరికి ఫజులఖాన్, షేక్ మదీనా కొండంత అండగా నిలిచారన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న ముస్లిం పౌరులను దేశ ద్రోహులుగా, సంఘ విద్రోహ శక్తులుగా చిత్రీకరిస్తూ ఆక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేస్తోందని తెలిపారు. ఈ దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా పేదలు, కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, మైనార్టీ నాయకులు షేక్ జానీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చాట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌పి స్థలం సర్వే

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ ఎన్ఎస్‌పి స్థలాన్ని రెవిన్యూ, మున్సిపల్ అధికారులు గురువారం సర్వే చేశారు. కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టిన తరువాత పిసి చైర్మన్ కోట వీరబాబు, డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, డబ్ల్యుయుఐ ప్రెసిడెంట్లు ఎన్ఎస్పి స్థలం అన్యాక్రాంతం అవుతోందని రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఎన్ఎస్పి స్థలం 5 ఎకరాలు భూమిని సర్వే నిర్వహించి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో అధికారులు ఎన్ఎస్పి స్థలానికి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సురేష్ ,రెవెన్యూ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది,పీసీ చైర్మన్ కోట వీరబాబు , డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ ,ఎన్ఎస్పి డిఇ శశి కమారి, ఎఇ, నీటి సంఘం ప్రెసిడెంట్లు మన్నెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మునిసిపాలిటీలో మంచినీటి దాహార్తిని తీర్చేందుకు రూ.నలభై లక్షల డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ నిధులతో ఏర్పాటు చేసే మంచినీటి పైప్‌లైన్లు పనులకు కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు గురువారం వెస్ట్ ఇబ్రహీంపట్నంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ మంచినీటి పైప్ లైన్లు ద్వారా 19,20,21 వార్డుల్లో మంచినీటి సరఫరా చేయడానికి డిఎమ్ఎఫ్ ఫండ్‌తో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వెస్ట్ ఇబ్రహీంపట్నం మసీదు బజార్, ఎస్టీ కాలనీ, గాజుల పేట, జలగలపేట ప్రాంతాల్లో దాహార్తిని తీర్చేందుకు ఈ పైప్ లైన్లు ఉపయుక్త కరంగా ఉంటుందని



అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి మంచినీటి కొరతను తీరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నారాయణ, కొండపల్లి మునిసిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి మణిరాజ్ (ఫణి), జల్లి కాంతారావు, బొంతా మురళి, బాబు పాల్గొన్నారు.

21న మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణం మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 21న మధ్యాహ్నం 2గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రసాదరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నందిగామ ఎంపీపీ పి రమాదేవి అధ్యక్షతన జరిగే ఈ సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల్లో జరిగే అభివద్ధి కార్యక్రమాల, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై మాట్లాడేందుకు జరిగే ఈ సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం : సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ : రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. గురువారం ఆమె తన కార్యాలయంలో మాట్లా



డుతూ ఖరీఫ్ 2025-26 సీజన్‌లో ఎర్రగొర్రె, పెసర, మినుములు వంటి పప్పుదినుసుల కొనుగోలును నాఫెడ్ ఎన్‌సీసీఎఫ్ సంస్థల ద్వారా ప్రైస్ సపోర్ట్ స్కీమ్ కింద అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులు తమ పంటలను కనీస మద్దతు ధరకు నేరుగా ప్రభుత్వ సంస్థలకు విక్రయించే అవకాశం కలుగుతుందని, మధ్యవర్తుల దోపిడీ లేకుండా నేరుగా కొనుగోళ్లు జరుగుతాయని తెలపారు. పప్పుదినుసుల సాగుకు ప్రోత్సాహం లభించి రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 560 మంది వైద్య సేవలు పొందారు. కంటి పరీక్షలతోపాటు బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెట్టెం శివరాం, ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, కృష్ణ ఫార్మర్స్ కోపరేటివ్ సొసైటీ చైర్ పర్సన్ యానాల గోపీచంద్, ఏఎంసి డైరెక్టర్ ఎస్ డి జాన్ బాషా, టీడీపీ ప్రసిడెంట్ షేక్ సుభాని, ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ధరణికోట వారి పెన్షనర్స్ భవనంలో పెన్షనర్ల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరణికోట లక్ష్మీనరసమ్మ, గురునాథమ్ పెన్షనర్ల సంఘ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. 70 సంవత్సరాలు నిండిన సంఘ సభ్యులకి ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ ధరణికోట వెంకటరమణ, జగ్గయ్యపేట సంఘ ప్రెసిడెంట్ దాదా వినోద్ బాబు, వైస్ ప్రెసిడెంట్ కే పూర్ణచంద్రరావు, పాల్గొన్నారు.

ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బుదవాడ గ్రామంలో బుధవారం రాత్రి గ్రామానికి చెందిన వైసిపి సానుభూతిపరుడు బాణావతు నాగరాజుకు చెందిన సుమారు నాలుగు లక్షల విలువ చేసే వ్యవసాయ ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని, బాధిత ట్రాక్టర్ యజమానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పరిటాల పెద్ద సైదులు, ఎస్టి సెల్ భూక్య గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట సబ్ డివిజన్ పరిధిలో జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల సంబంధించి ప్రస్తుత రబి సీజన్‌కు ఎటువంటి యూరియా కొరత లేదని జగ్గయ్యపేట వ్యవసాయ సహాయసంచాలకులు సి భవాని తెలిపారు. ఈ రబి సీజన్‌లో వరి 9,800 ఎకరాలు, మొక్కజొన్న 6,000 ఎకరాలు సాగు అయ్యే అవకాశం ఉందని,మిర్చి 12,000 ఎకరాలు సాగులో ఉందని, ఇవి కాకుండా ఇతర పంటలు అన్నిటి కలిపి 8,000 టన్నుల యూరియా అవసర ఉందని తెలిపారు. దీనిలో సుమారు 5,600 టన్నులు వ్యవసాయ సహకార సంఘాలలలో అందుబాటులో ఉందన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మితో కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.

చేగు విద్యాలయం ప్రిన్సిపాల్‌కు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని చేగు విద్యాలయం ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు జన్మదినం సందర్భగా శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ఆధ్వర్యంలో నిరుపేద ఆర్య వైశ్య కుటుంబానికి చెందిన రంగం రామయ్యకు మందులు పంపిణీ చేశారు. అనంతరం అయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు పేరూరి వెంకట లక్ష్మి నరసింహరరావు, చంద్రమౌళీశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గెల్లా పూర్ణ చంద్రరావు, ఆర్యవైశ సంఘం జిల్లా వర్తక వాణిజ్య కమిటీ చైర్మన్ కొత్త పురుషోత్తం, శ్రీ వాసవి సేవా సమితి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిన్నం సీత రామ కష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల : రహదారిపై నడుచుకుంటూ వెళు _న్న వ్యక్తిని వెనక నుండి ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పరిటాల గ్రామ శివారు నక్కలంపేట అడ్డరోడ్డు వద్ద బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్ మంగల్ బడి ప్రాంతానికి చెందిన జాయ్ కుమార్ సాహ దొనబండ ప్రాంతంలోని ఒక క్రషర్‌లో పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి కంచికచర్ల నుండి దొనబండ కాలినడకన వెళు తుండగా అదే వైపుగా విజయవాడ వెళుతున్న ఏపీ16ఈజెడ్ 4698 నెంబర్ కలిగిన ద్విచక్ర వాహనం వెనుక నుండి కుమార్ సాహును ఢీ కొట్టింది. తల వెనుక బలమైన గాయమై రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కుమార్ మృతి చెందారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పది ఫలితాల్లో అగ్రభాగాన నిలవాలి : డిఇఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పదో తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రభాగాన నిలిపే లక్ష్యంతో విద్యాశాఖ కషి చేస్తోందని జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు తెలిపారు. జిల్లాలో అమలవుతున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్ పరిశీలనలో భాగంగా గురువారం ఆయన లేడీ ఆంప్తిల్ ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రతి పాఠశాలలో చిత్తశుద్ధితో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలతో అసెంబ్లీ నిర్వహించి విద్యా బోధన స్థితిగతులపై చర్చించారు. పదవ తరగతి విద్యార్థినుల బోధన విధానాన్ని పరిశీలించిన డీఈఓ, నోట్‌బుక్స్‌ను ఉపాధ్యాయులు సరిగా సరిదిద్దుతున్నారా అనే అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పాఠశాల అకాడమిక్ రిజిస్టర్లు,



విద్యార్థినితో మాట్లాడుతున్న డిఇఒ సుబ్బారావు

ఇతర రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. నిరంతర పరిశీలనతో పాటు తరచూ తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థినుల ప్రగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు నివేదించాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక మున్సిపల్ పార్క్ ప్రాంగణంలో ఉన్న మున్సిపల్ గవర్నమెంట్ హైస్కూల్‌లోడివిజన్ స్థాయి హిందీ ఉపాధ్యాయుల ఒరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఎస్సెస్సీ పరీక్షల ఫలితాల మెరుగుదలకు రెమిడియల్ బోధన కీలకమన్నారు. విద్యార్థుల అభ్యాస లోపాలను గుర్తించి లక్ష్య సాధనతో బోధన చేపట్టాలని సూచించారు. ఎస్సెస్సీ ఫలితాల సాధనలో రిమిడియల్ బోధన కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఒరియెంటేషన్ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామని, హిందీతో పాటు అన్ని సబ్జెక్టులకు ఈ ఒరియెంటేషన్ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఉపవిద్యాశాఖాధికారి శేఖర్ సింగ్,ప్రధానోపాధ్యాయులు కె. శ్రీరమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోగులకు ఓపి కష్టాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: జిల్లా సర్వజన ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. మెడికల్ వైద్య కళాశాల బోధన ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయిన తర్వాత జిల్లా నలుమూలల నుంచి వచ్చే రోగుల సంఖ్య కూడా పెరిగింది. ఈ క్రమంలో రోగులు ఓపి తీసుకోవాలంటే పెద్ద ప్రహసనంగా మారింది. సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటం



లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రోగుల క్యూలైన్లు పెరిగిపోయి బయట వరండా వరకు వస్తున్నాయి. బుధవారం 12 గంటల సమయంలో ఓపీ సిబ్బంది కౌంటర్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఉన్న ఒక్కగానొక్క వ్యక్తి కౌంటర్లో లేకుండా ఫోన్ చూసుకుంటూ కాలక్షేపం చేస్తుండటం గమనార్హం. ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు మెరుగుపడి రోగులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో ఓపి సేవలను సమర్థవంతంగా నిర్వహించేలా బోధనా ఆస్పత్రి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

కోడూరు పంచాయతీ కార్యదర్శిగా మల్లికార్జునరావు

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా పి మల్లికార్జునరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. గత కొన్ని నెలలుగా నాగాయలంక పంచాయతీ కార్యదర్శి జరుగు పవన్ ఇంచార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నాగాయలంక మండలం గణపేశ్వరం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న మల్లికార్జునరావు ప్రమోషన్‌పై కోడూరు గ్రామపంచాయతీ గ్రేట్ వన్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరంలోని దళితవాడకు చెందిన వంద మంది వృద్ధ మహిళలు, వితంతువులకు న్యాయవాది తిరివిధి వెంకయ్య చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిషోర్, వైఎస్సీ టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరావు, స్థానికులు పోలిమేర పేతురు, బొకినాల కోటేశ్వరావు, రాంబాబు, బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గూడూరు పంచాయతీ పరిధిలో ఇల్లు కాలిపోయిన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసారు. అనంతరం గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న రోగులను సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోతన స్వామి, మాజీ సర్పంచ్ రామోజీ, కోలపల్లి రజిని, ఆంజనేయులు, బేతాళ స్వామి, రాసిశెట్టి దుర్గారావు, కాట్రగడ్డ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-పామర్రు: అనారోగ్య కారణంగా ఇటీవల మరణించిన స్టార్ ఆటో యూనియన్ కార్మికుడు నిమ్మగడ్డ పవన్ కుమార్ కుటుంబానికి ఆటో కార్మిక సంఘం నాయకులు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు ఆటో యూనియన్ అధ్యక్షుడు కొడమంచిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల నుండి సేకరించిన నగదును పవన్‌కుమార్ సతీమణి శోభనకు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు అరుగు నాగరాజు, చెన్నకేశవుల వేణుగోపాల్, లక్ష్మణరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-పామర్రు: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించి ధైర్యంగా తీసుకునే చిన్న నిర్ణయం వల్ల పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా ఫైర్ ఆఫీసర్ ఏసురత్నం అన్నారు. గురువారం మండల పరిధిలోని కురుమద్దాలిలో ఉన్న శామ్ ఆక్వా ఎక్స్పోర్ట్ కంపెనీ సమావేశ భవనంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఏసురత్నం మాట్లాడుతూ సహజంగా పెద్ద కంపెనీలు గ్రామాలకు దూరంగా ఉంటాయని అలాంటి వాటిలో ప్రమాదాలు జరిగినప్పుడు దగ్గరలోని అగ్నిమాపక సిబ్బంది రావడానికి కొంత సమయం పడుతుందన్నారు. అలాంటి సమయంలో అక్కడ పనిచేస్తున్న సిబ్బందిలో ఒకరైన ధైర్యంతో తక్షణమే కీలక నిర్ణయాలు తీసుకుని ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చు లేదా ప్రమాదాన్ని నివారించవచ్చు



అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు భయపడి పారిపోకుండా ధైర్యంగా సరైన నిర్ణయం తీసుకోవడం అందుబాటులో ఉంచుకున్న రక్షణ పరికరాలను వినియోగించడం వల్ల ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఫైర్ స్టేషన్ అధికారి ఎన్.రాంబాబు, శామ్ ఆక్వా హెచ్ఆర్ అయోధ్య ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-పామర్రు: మహిళా సంఘాలు ఆర్థికంగా బలపటానికి సరైన సమయంలో ఆర్థిక సహకారాన్ని అందించేందుకు స్థానిక బ్యాంకులు కృషి చేయాలని డిఆర్డిఏ పిడి హరి హరినాథ్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో సంయుక్త మండల బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఎంపీడీవో కే జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకులు ఇవ్వవలసిన లోన్లు నిర్వహించాల్సిన విధులు పూర్తి చేయాల్సిన టార్గెట్ల మీద చర్చ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిరుపతయ్య,లీడ్ బ్యాంకు అధికారి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. నాగళ్లరాజేశ్వరమ్మ, జానకి రామయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కె.సాంబిరెడ్డి, ఉపాధ్యక్షుడు బి.సత్యనారాయణ, సెక్రటరీ హాసన్ అహ్మద్, ట్రెజరర్ టిఎన్ఎం కోటేశ్వరరావుతో పాటు 20 మందితో కార్యవర్గం ఏర్పాటైంది.

దుప్పట్లు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: దేవరపల్లి, గురువిందపల్లి గ్రామాలలో గ్రేస్ చర్చి పాస్టర్ అల్డిన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి క్రీస్తు బోధనా సభను నిర్వహించారు. పాస్టర్ రవికిరణ్ ప్రధమ వర్ధంతి సందర్భంగా భార్య అక్సారాణి గ్రామంలోని పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నాగాయలంక: పర్ర చివర గ్రామంలో పాముకాటుకు గురై చనిపోయిన ఆరేవరపు వీరరాఘవయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు డిమాండ్ చేసినారు. కుటుంబానికి జీవన ఆధారంగా ఉన్న వీర రాఘవయ్య చనిపోవడం బాధాకరమని, అధికారులు, ప్రతినిధులు స్పందించి ప్రభుత్వం ద్వారా వారి కుటుంబానికి సహాయం అందేలా కృషి చేయాలని, కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

నాగేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల: విజయవాడ దుర్గగుడి పాలకమండలి సభ్యుడిగా నూతనంగా నియామకమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావును గురువారం ఘంటసాల గ్రామంలో ఘనంగా సత్కరించారు. ఏపీ రాష్ట్ర పద్మశాలి సంఘం కో-కన్వీనర్ అందె జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగ సభ్యులు వుడతా చిత్తరంజన్ సాయి, పద్మశాలి యువజన సంఘం కార్యదర్శి కొడాలి శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేడు చిన ఓగిరాలకు పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు మండలం చినఓగిరాల పరిధిలో ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించనున్న డొంకరోడ్డు



పనుల పరిశీలనకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ శుక్రవారం రానున్నట్లు సమాచారం. చినఓగిరాల నుండి పెదఓగిరాల వెళ్లే డొంకరోడ్డును వంద మీటర్ల మేర సాయిల్ స్టెబిలైజేషన్ సిస్టమ్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారు. ఈ పనులను పరిశీలించేందుకు డిప్యూటీ సిఎం రానున్న నేపథ్యంలో పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్, డీపీఓ అరుణ ఏర్పాట్లు పరిశీలించారు.

పెన్షనర్స్ డే

ప్రజాశక్తి-పామర్రు: పెన్షనర్స్ డేను పురస్కరించుకుని ఘంటసాల-ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో గురువారం పరుచూరి కష్ణమూర్తి దంపతులకు కళాపీఠం అధ్యక్షులు వెంకట మురళీకష్ణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, ప్రముఖ హార్మోనిస్టు మాచిరాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కంకిపాడు: తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో పోరంకి జిల్లా పరిషత్ స్కూల్లో రూ.41 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతులకు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఓ విచారణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గతంలో డీఎంహెచ్ఓ కార్యాలయంలో డిప్యూటీ డెమోగా పనిచేసిన నాగరత్నంపై వచ్చిన ఆరోపణలపై గురువారం పశ్చిమగోదావరి జిల్లా డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతాబాయి విచారణ నిర్వహించారు. జిల్లాలో ప్రైవేటు ఆస్పత్రుల లైసెన్సుల రెన్యువల్, నూతన అనుమతుల మంజూరు తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో వైద్యశాఖ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. కృష్ణా జిల్లాలో డీఎం అండ్ హెచ్ఓగా డాక్టర్ శర్మిష్ట పనిచేసిన కాలంలో నాగరత్నం డిప్యూటీ డెమోగా విధులు నిర్వహించగా, ఆస్పత్రుల లైసెన్సుల రెన్యువల్, అనుమతుల మంజూరులో అనేక అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. డీఎంహెచ్ఓకి తెలియకుండా ఆమె సంతకాలను ఫోర్జరీ చేశారనే అంశంపై అప్పటి జిల్లా విద్యాశాఖాధికారి శర్మిష్ట ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆమె పనితీరుపై అందిన ఫిర్యాదుల ఆధారంగా ప్రాథమిక విచారణ చేపట్టి వైద్యశాఖ ఆర్జేడీ ఇటీవల నాగరత్నాన్ని సెలవుపై పంపించారు. ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ గురువారం డీఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో జరిగింది. ఈ విచారణకు గతంలో డీఎం అండ్ హెచ్ఓగా పనిచేసిన డాక్టర్ ఎస్.శర్మిష్టతో పాటు డిప్యూటీ డెమో నాగరత్నం హాజరయ్యారు. విచారణలో సేకరించిన వివరాలతో కూడిన నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని విచారణాధికారి డాక్టర్ గీతాబాయి తెలిపారు.

బీమా రంగంలో విదేశీ పెట్టుబడులపై నిరసన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

బీమా రంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అనుమతి ఇస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నిరసనగా గురువారం మచిలీపట్నంలో యూనియన్ బ్యాంక్ ముందు కొవ్వొత్తుల ప్రదర్శనతో పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ చర్యలు ప్రజల పొదుపుపై ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. కొన్ని బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాలను కూడా ఉపసంహరించాలని ప్రయత్నం జరుగుతోందని, దీన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్సు బ్యాంకు ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్



కమిటీ నాయకులు జి.కిషోర్‌కుమార్, డి.వాసు, వై స్వామినాథ్, ప్రసాద్, శ్రీనివాస్, వాణి, ఝాన్సీ, రాధాకృష్ణ మూర్తి, గుప్తా పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించాలి

ధర్నాలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ




ప్రజాశక్తి-విజయవాడ : ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పేరిట ప్రైవేటు కార్పొరేట్ వర్గానికి అప్పగించే చర్యను విరమించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో చంద్రబాబు ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా గురువారం విజయవాడ ధర్నా చౌక్‌లో సీపీఐ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ... ప్రభుత్వ భూములు, ప్రభుత్వ భవనాలు, కేంద్ర ప్రభుత్వ అనుమతులతో నిర్మించిన వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం దారుణమన్నారు. పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదని చంద్రబాబు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. వాస్తవంగా వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇప్పటికే విద్యారంగం పూర్తిగా ప్రైవేటీకరణ దిశగా వెళ్తోందన్నారు. ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల పేద ప్రజలకు వైద్యం దూరమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, రికార్డు స్థాయిలో ఉత్పత్తి జరుగుతున్నా ప్రైవేటు సంస్థలకు లాభం చేకూర్చేలా చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సిద్ధార్థలో హిందీ వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాజభాష హిందీ ప్రచార ప్రణాళికలో భాగంగా విజయవాడ పి.బి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు గురువారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కేంద్ర మంత్రిత్వ శాఖకు చెందిన అధికారభాషల విభాగం వార్షిక కార్యక్రమంలో భాగంగా పి.బి. సిద్ధార్థ కళాశాలలో నవ భారతం- నవ ఖాదీ, హిందీ భాష ఉపయోగం, జాతీయోద్యమంలో ఖాదీ పాత్ర, గ్రామీణ చేనేత పరిశ్రమల ఆవశ్యకత తదితర అంశాలపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ పోటీల్లో బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు బి. భావన, జి. అక్షయ, ఎన్.యామిని బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేక రమేశ్, ఖాదీ, గ్రామీణ కమిషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ రవికుమార్, హిందీ కార్యాలయ అధికారి ఎస్.ఉదయకిరణ్ జ్ఞాపకలను బహుకరించారు. ఈ పోటీలను హిందీ విభాగాధిపతి కె.పథ్వి, అధ్యాపకురాలు ఎస్.కృష్ణప్రియ పర్యవేక్షించారు.

నేషనల్ రోబోటిక్స్‌లో డాన్‌బోస్కో విద్యార్థులకు బహుమతులు



విజయవాడ : నేషనల్ రోబోటిక్స్‌లో డాన్‌బోస్కో విద్యార్థులు ప్రథమ బహుమతి పొందినట్లు స్కూల్ ప్రిన్సిపల్ సుమ తెలిపారు. గురునానక్ నగర్ డాన్‌బాస్కో సిబిఎస్ఇ పాఠశాలలో నీతి అయోగ్ వారి నేషనల్ ఇన్నోవేషన్ హబ్ సెంటర్‌లో విద్యార్థులకు రోబోటిక్స్, డ్రోన్ తయారీలో శిక్షణ ఇస్తున్నారు. దానిలో శిక్షణ పొందిన డాన్‌బాస్కో పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు పృథ్వీ, బార్గవ్‌లు తయారు చేసిన ఆస్ట్రో రోబో ప్రాజెక్టుకు ఈ నెల 14న హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్ స్కూల్ రోబోటిక్స్ పోటీల్లో ప్రథమ బహుమతి కైవశం చేసుకున్నారు. విజేతలైన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపల్ సుమ అభినందనలు తెలిపారు.

టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలి



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు కోరుతూ నగరంలోని ధర్నా చౌక్ వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తప్పని సరిగా టెట్ రాయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇప్ప నాలుగు నెలలైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఉన్న లక్ష మంది ఉపాధ్యాయులు 2010 ముందు నియామకం పొందిన వారు టెట్ పాస్ కాకపోతే వాలంటరీ రిటైర్మెంట్ చేసి పంపాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వెంటనే సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టంలో కూడా సవరణ చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుడికి మినహాయింపు ఇచ్చే విధంగా యన్‌సిటిఇ నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రానికి విద్యాహక్కు చట్టానికి సవరణ చేసి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ.. చిన్న చిన్న తప్పులకు షోకాజ్ నోటీస్‌లు ఇచ్చే అధికారులు గత సంవత్సరం యస్‌యస్‌సి విద్యార్థుల కోసం వంద రోజుల కార్యచరణ కార్యక్రమంలో సెలవు దినాలలో పని చేసిన వారికి 10 రోజులు జీఓ ఇచ్చినా సి.సి.యల్ లీవ్ యాప్‌లో నమోదు చేయని అధికారుల విధానాన్ని తప్పు బట్టారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య, జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస రావు పాల్గొని మాట్లాడారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు కృష్ణయ్య, సహాధ్యక్షురాలు పి.లీల, జిల్లా కోశాధికారి పి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు కె. గంగ రాజు, యన్ ముత్తయ్య, వి.కొండల రావు, పాల్గొన్నారు.

కానిస్టేబుల్ హత్య కేసులో కుటుంబ సభ్యులకు జైలు

ప్రజాశక్తి-విజయవాడ

ఎ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ హత్య కేసులో కుటుంబ సభ్యులకు న్యాయస్థానం కఠిన కారాగార శిక్ష విధించింది. ఐదుగురు నిందితుల్లో నలుగురికి ఏడేళ్లు, మరొకరికి ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి గురువారం తీర్పునిచ్చారు. మృతుడు కొడుకు షేక్ సద్దాం హుస్సేన్ 2016 డిసెంబర్ 21న జి.కొండూరు పోలీసు స్టేషన్ పరిధిలో తన తండ్రి షేక్ మహమ్మద్ అయూబ్ రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై జి.కొండూరు పోలీసు యాక్సిడెంట్ కేసు నమోదు చేసి విచారిస్తున్న క్రమంలో, ప్రత్యక్ష సాక్షి అయూబ్ తండ్రి ఇచ్చిన సమాచారం, ఇంటి పరిసర ప్రాంతాలలోని సి.సి.కెమెరాల ఆధారంగా ప్రమాదం జరగలేదని, కుటుంబ సభ్యులే హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని గుర్తించి సదరు కేసును హత్య కేసుగా మార్చి కృష్ణ లంక పోలీసులకు ఈ కేసును బదిలీ చేశారు. అప్పటి కృష్ణ లంక ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విచారణ అనంతరం నింధితులపై విజయవాడ లబ్బీపేట పోలీసు క్వార్టర్స్ ఏరియాకు చెందిన ఎ1 షేక్ నీలోఫర్ సుల్తానా, ఎ2 షేక్ సద్దాం హుస్సైన్, ఎ3 షేక్ ఇమ్రాన్ హుస్సేన్, ఎ4 షేక్ జకీరున్నీసా , ఎ5 షేక్ నజియా సుల్తానాలను కోర్టులో హాజరుపరిచారు. విచారణలో నేరం రుజువు కావడంతో నిందితులకు జైలు శిక్ష విధిస్తూ 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ బి.అబ్రహాం తీర్పునిచ్చారు.



21న చదరంగం పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని హోటల్ డివి మేనర్ రోడ్ శ్యామ్ నగర్ 2వలైన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఈ నెల 21న జిల్లా స్థాయి ఓపెన్ ప్రాక్టీస్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మందుల రాజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చదరంగ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఎటువంటి వయస్సు పరిమితి లేకుండా అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు నగదు, ప్రోత్సాహంతో పాటు మెమెొంటో, మెడల్స్, ట్రోఫీలు, సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కేబుల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కె.వి శ్రీనివాస్ రావు , జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి అక్బర్ పాషా, మందుల రాజీవ్ పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఖజూఎష్ట్రవం.శీతీస్త్ర, 9030308811 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

క్విజ్ పోటీల్లో నాగార్జున విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని నాగార్జున హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఈనాడు, ఈ టీవీ ఆధ్వర్యంలో "ఈనాడు ప్రతిభా పాటవ" పోటీల్లో భాగంగా హైస్కూల్ పిల్లలకు క్విజ్ పోటిల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి షేక్ నాఫిజా, రెండవ బహుమతి పివిఎల్ సాయి సుశీల్, మూడవ బహుమతి లోహిత సుష్మ, అలాగే బి మన్విత, వి ప్రణతి, పి జయలక్ష్మి కుమారి, పి సాయి శ్రీ దర్శిత బహుమతులు పొందారు. గెలుపొందిన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ చావా కృష్ణయ్య బహుమతులు అందచేశారు.



నిత్యం నీటి పరీక్షలు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : రక్షిత మంచినీటి పరీక్షలను నిత్యం నిర్వహించాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వేముల శ్యామలాదేవి రోడ్డు, ఏఎస్ రామారావు రోడ్డు, క్రీస్తు రాజపురం, గంగిరెద్దుల దిబ్బ, మహానాడు రోడ్డు ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. ముందుగా గంగిరెద్దుల దిబ్బ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని, పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు వచ్చే ప్రతి పైప్లైన్‌ను మార్చి కొత్త పైప్ లైన్లు వేసి ఎక్కడ లీకేజీ లేకుండా నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా కొండప్రాంతాలలో తాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎమినిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీకి గాంధీ పేరు కొనసాగించాలి



ప్రజాశక్తి- విజయవాడ సిటీ : గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్ముడి పేరు తొలగిస్తూ కేంద్రం తీసుకువస్తున్న నూతన చట్టాన్ని పలువురు గాంధీయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మహాత్ముడి పేరు తొలగించినందుకు నిరసనగా గాంధీ హిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీ హిల్ నందు గాంధేయవాదులు శాంతియుత నిరసన తెలిపారు. గురువారం గాంధీ హిల్ ఫౌండేషన్ కార్యదర్శి వై రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీ మేయర్ జంధ్యాల శంకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించటం విచారకరమన్నారు. ప్రధాని మోదీ తక్షణమే స్పందించి జరిగిన పొరపాటున సరిదిద్దుకొవాలని కోరారు. ఏపీ హరిజన సేవా సంఘం అధ్యక్షులు చెన్నుపాటి వజీర్ మాట్లాడుతూ మోడీ పని తీరు చూస్తుంటే దేశ చరిత్ర పుటలలో నుంచి గాంధీ, నెహ్రూ పేర్లను తొలగించాలనే ఆలోచనలతో పరిపాలన సాగిస్తున్నట్లు ఉందన్నారు. గాంధీ హిల్ ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ రావి శారద మాట్లాడుతూ ప్రధాని మోడీ తక్షణమే చేసిన తప్పును సరిదిద్దుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గాంధీ హిల్ ఫౌండేషన్ డెవలప్మెంట్ సభ్యులు రష్మీ, నాస్తిక్ కేంద్రం ప్రతినిధులు నియంత, సాధిక్, చునావ్, నాగరాజ్, శివశంకరరావు సాగర్, ఆలీ, సీనియర్ సిటిజన్స్ మహబూబ్ ఆజాం, డోకిపర్తి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

చక్కటి సందేశాత్మక చిత్రం 'బ్యాడ్ గర్ల్స్'



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడలో ప్రసిద్ధిగాంచిన గాంధీ పర్వతాన్ని బ్యాడ్ గార్ల్స్ చిత్ర యూనిట్ సందర్శించింది. గాంధీ పర్వతం నుంచి సిటీ అందాలను వీక్షించి సెల్ఫీలు దిగారు. గాంధీ పర్వతానికి వచ్చిన సందర్శకులు చిత్ర యూనిట్‌తో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. అనంతరం చిత్ర ప్రమోషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ అనుకు రూబెన్స్ మాట్లాడుతూ దర్శకుడు మున్నా ధూళిపూడి ఒక చక్కటి సందేశాత్మక చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్ అద్భుతమైన పాటలు రచించగా వాటికి తనదైన శైలిలో సంగీతాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. చిత్ర దర్శకుడు మున్నా ధూళిపూడి మాట్లాడుతూ నేటి సమాజంలోని ఎంతోమంది అమ్మాయిల నిజజీవిత కథలతో స్ఫూర్తి పొంది ఈ చిత్రాన్ని తీయడం జరిగిందన్నారు. హీరోయిన్స్ పాయల్ చెంగప్ప, రోషిని మాట్లాడుతూ చిన్నచిన్న పాత్రలకే పరిమితమైన తమకు ఈ చిత్రం ద్వారా హీరోయిన్స్ అవకాశం లభించడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. చిత్ర హీరోలు మోయిన్, రోషన్ సూర్య మాట్లాడుతూ ఈ చిత్రంలో కామెడీ, ప్రేమ సన్నివేశాలు ప్రేక్షకులను అలరిస్తాయని, కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని వీక్షించవచ్చని తెలిపారు. డిసెంబర్ 25న తమ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు.